# కన్నెమనసు మారింది

కె. స్వరాజ్యలక్ష్మి

"రాధీ! చిట్టి నుంచి లెటరు వచ్చింది. తలుపు తియ్యి" అని తలుపు కొడుతున్న సుమన గొంతు స్టేటిస్టిక్స్‌తో తల బద్దలు కొట్టుకుంటున్న రాధికకు శృతి సరిచేసి మీటిన వీణానాదంలా వినిపించింది. లేడిలా గెంతి తలుపు తెరచి సుమన చేతిలోంచి కవరు లాక్కుంది అంతవరకు విసిగిన ప్రాణానికి చిట్టి లెటరు నిజంగా అమృతపు జల్లే రాధిక ఒక్కగానొక్క తమ్ముడు- చిట్టి. అసలు పేరు శ్రీధర్. ఇంజనీరింగ్ ప్రీఫైనల్‌లో ఉన్నాడు. రాధిక యూనివర్సిటీలో మనస్తత్వశాస్త్రంలో రిసెర్చ్ చేస్తోంది. సుమన ఆమె స్నేహితురాలు, తెలుగులో పి. హెచ్. డి. చేస్తోంది. చిట్టి ఉత్తరం వస్తే లోకాన్ని మరచిపోయే రాధిక సుమన కెప్పుడూ ఒక వింతే! సోదరసోదరీల ప్రేమనునోచుకోలేని సుమనకు ఆ వాత్సల్యంలోని తియ్యదనం, హృదయస్పందన అర్థంకావు.

'రాధీ...' అంటూనే పిల్చింది సుమన.

"ఊ! నన్ను డిస్టర్బ్ చెయ్యకు...ఒక తలగడా మీద తలపెట్టి రెండోది ఒళ్ళో పెట్టుకొని దానిమీద చిట్టి వ్రాసిన గులాబీ కాగితాలమీద నల్లని సిరాతో వ్రాసిన ఆ అక్షరాల వరుసను చదువుతున్న రాధికని కదపడం సాధ్యంకాదని అనుభవ పూర్వకంగా తెలిసిన సుమన వెళ్ళిపోయింది. పూంగర్ల్

విశాఖ,
7.1.71.

నా ప్రాణ ప్రియమైన అక్కా!

నీ నుంచి ఉత్తరాలు వస్తున్నాయిగానీ వాటిలో ఏం సారం ఉండడంలేదని వ్రాయడానికి బాధగా ఉంది. నీవు ఆ రిసెర్చ్ పనితో ఎంతగా శ్రమపడుతున్నావో ఊహించగలను. అయినా నా కోరిక మన్నించు. నీనుంచి నేనాశించిన రీతిలో ఉత్తరాలు రాకుంటే ఎంత నిరాశగా ఉంటుందో నీవూహించలేవు. ఆరోజంతా చదువుసాగదు. విప్పిన ప్రతి పేజీలో నీవే కనిపిస్తావు. నీ లేఖకోసం చంద్రుని కోసం చకోరంలా ఎలా వేచి ఉంటానో తెలిసీ, నా మనసెరిగిన నా అక్క అలా ప్రవర్తిస్తుంటే ఈ చిట్టి మనసు ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు అక్కా! ప్లీజ్. ఇకనుంచి పెద్ద పెద్ద ఉత్తరాలు వ్రాస్తావు కదూ!

ఈ రోజు నే వ్రాయబోయే విషయాలు చదివి నా మీద కోపం తెచ్చుకోకు. ఇంటినుంచి ఉత్తరం వచ్చింది. దానిలోని సారం వ్రాస్తే నీకు నిజంగా కోపం వస్తుంది. అయినా వ్రాయక తప్పదు. అమ్మ నాన్నగారు నీకు వ్రాయలేక కడుపులో దాచుకోలేక ఎలా బాధ పడుతున్నారో తెలుసా! ఒకసారి అనిపిస్తుంది. నీకు అన్ననై పుట్టినా బాగుండేదని. "పెళ్ళంటే ఇష్టంలేదంటావు, భయమంటావు. నీవు మాట్లాడే అనుభవం లేని మాటలకు అర్థం లేదు. క్షమించు ఇంత సూటిగా విమర్శిస్తున్నందుకు ఒక్కసారి కొమ్మూరి వేణుగోపాలరావు వ్రాసిన ఒకే పాటకు రెండు రాగాలు చదువు. అందులో హీరోయిన్ కూడా అలానే అపోహపడుతుంది. అందరూ అలానే అనుకుంటే ఈ నాడింతమంది ఎగ్జిస్ట్ అయి ఉండేవారుకాదు, అది తప్పుకాదు. సృష్టి అలా చేయమని శాసిస్తోంది. అందులో మన ఇష్టాయిష్టాలకు తావుండదు, అందునా నీలాటి చదువుకున్న అమ్మాయి. లోక జ్ఞానం లేకుండా ఇలా అనడం. నిజంగా హాస్యాస్పదం. ఇలా వ్రాసి నిన్ను కష్టపెట్టడం ఇష్టం లేకున్నా కలం ఆగడం లేదు. అక్కా! నీ నా మాత్రం పెద్దలకు తెలీదంటావా! ఎందుకు అమ్మ నాన్నమాట కాదంటావో అర్థంకావడం లేదు. నీ జీవితాన్ని చేజేతులా ఎంత నాశనం చేసుకుంటున్నావో ఇప్పుడర్థం చేసుకునే స్థితిలో లేవు. నీ అర్థంలేని భయాలతో, వెర్రి ఆలోచనలతో అమ్మ నాన్నగారికి ఎంత మానసిక పరివేదనని పదిలంగా అందిస్తున్నావో తెలుసా! "పెళ్ళికాని ఆడది గుండెలమీద కుంపటి" అంటారు పెద్దలు. ఆ సామెత నీ దగ్గర వర్తించకపోయినా సత్యదూరం మాత్రం కాదని నాన్నగారి ఉత్తరం చెబుతోంది.

"చిట్టీ! నీవుకూడా నన్నే అంటున్నావా! నా బాధలు, కష్టాలు వెలిబుచ్చితే అర్థం చేసుకోడానికి నీవైనా ఉన్నావనుకున్నా ఇన్నాళ్ళు. అది నిజం కాదని తేలిపోయింది." అనుకుంటున్నావా అక్కా పోనిలే! నన్నెంతగానైనా తిట్టుకో, నాకభ్యంతరం లేదు. కాని పండంటి నీ జీవితం నాశనం కావడం నే సహించను, కనీసం ఊహించలేను. నీకోసం నా జీవితాన్నైనా పణంగా పెట్టాలనిఉంది. కానీ నీకు తోచిన మార్గంలోకాదు. నా క ని పి ం చి న మార్గంలో.

అక్కా! నీవు విద్యావతివి గావచ్చు. చదువులో అందని శిఖరాలందుకొని విజయఢంకా మ్రోగించవచ్చు. కానీ భారత స్త్రీకి పరిపక్వత కలిగేది మాతృత్వంతో. 'నీవు తప్పుగా అన్నిటినీ అంచనా వేస్తున్నావని' ఎవరికి చెప్పినా బాధపడతారు. నిజం చేదుగా ఉంటుందని తెలుసు, కేవలం నీ తాత్కాలిక సంతోషంకోసం నిన్ను సమర్థించలేను. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. జీవితంలో అన్నీ అయిపోయినట్టు నీవు మోడులా ఉండటం నేను, అమ్మ, నాన్నగారు ఎవ్వరూ సహించలేము. నీవూహించినట్టు వైవాహిక జీవితం నరకతుల్యం కాదు. నీకోసం బంగారు భవిష్యత్తు ఎదురు చూస్తోంది. ఆ కలిమి నీ చిట్టిని ఎంతైనా ఆనందపరుస్తుంది.

ఇంత వ్రాసి నిన్ను బాధ పెడితే మన్నించు. మనకే ఓ అన్నయ్య ఉంటే, నీకు చెప్పే అవసరం నాకు రాకపోనేమో! ఎంత వ్రాయకూడదనుకున్నా నాన్నగారి ఉత్తరం నన్ను ఆవేశపెడుతోంది. నీ చిట్టిని సరిగా అర్థంచేసుకొని, అందర్నీ ఆనందపరిచే నిర్ణయానికి వస్తావని ఎదురు చూస్తుండే...

నీ చిట్టి,

సుదీర్ఘమైన చిట్టి లేఖపూర్తి చేసేసరికి రాధిక కళ్ళనీళ్ళతో తడిచిన తలగడ చల్లగా తగిలింది. కారుమబ్బులు పట్టిన ఆకాశంలా ఉంది ఆమె మనసు. చెప్పలేని నిస్సహాయత కన్నీళ్ళరూపంలో ఇంకా బయటపడుతూనే ఉంది. "తనచిట్టేనా యిలావాడిగా విమర్శించింది. చిట్టికి ఎంతవయసొచ్చింది' ఆఖరికి చిట్టిమనసులో కూడా తనంటే అసహ్యం పేరుకుంటుందా! అమ్మ, నాన్నగారు ఇంత బాధపడుతున్నారా!" ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయింది రాధిక.

* * *

"రాధమ్మా ఫోన్‌కాల్ ..." వాచ్‌మెన గొంతు కలలోలా వినిపించింది నిద్రమత్తులో ఉన్న రాధికకు, మళ్ళీమళ్ళీ అదేగొంతు. మత్తుదిగి స్పష్టంగా విన్న రాధికకు వాచ్‌మేన్ కేకలు కంచుగంటలా వినవచ్చాయి. ఇదో టోరు! ఎవరై ఉంటారు! ఆలోచిస్తూ కామన్‌హాల్లోకి పరుగులాంటి నడకతో వెళ్ళి రిసీవర్ తీసుకుంది.

"హలో! రాధికా స్పీకింగ్..."

అవతలి కంఠం అపరిచితవ్యక్తిది. ఎవరో సుధాకర్ అట. తిరుపతి వస్తుంటే తనతండ్రి ఒకసారి చూసి రమ్మన్నారట. హాస్టల్లో ఎప్పుడు కలవచ్చు అనేది తెలిసికోడానికి ఫోను చేసాడట. ఇదీ ఆకాల్ సారాంశం.

మధ్యాహ్నం రెండుగంటలవుతోంది. డైనింగ్ హాల్లో ఇంకా కంచాలచప్పుడు అవుతూనే ఉంది. పాపం! సైన్సుకోర్సు వాళ్ళకంటే! లేబ్‌లో పని ఎప్పుడైతే అప్పుడే లంచ్ టైము. డైనింగ్‌హాలు సర్వర్లు కూరలేదని, పప్పయిపోయిందని అరవడం వాళ్ళకి మామూలే కామన్‌హాలు హడావిడిగా ఉంది.

"స్వరాజ్! టైమవుతోంది. క్విక్!" అంటే 'కమింగ్' అని పొలికేక.

'భరత్! నేను లైబ్రరీకి పోతున్నా!" అంటే 'వెయిట్ డియర్' అభ్యర్థన 'శాంతీ! నా టేబుల్ మీద పెన్ఉంది. వచ్చేప్పుడు పట్టుకురా" అంటే 'వెధవ మతిమరుపు' అంటున్నా వినుకోకుండా అన్ని గొంతులు కలగాపులగంగా వినవస్తున్నాయి. వరండాలో బట్టలమ్మే 'బ్రదర్' మూటవిప్పి బట్టలన్నీ పరచిపెట్టాడు. కాలేజీకి టైమవుతున్నా కొంతమంది అమ్మాయిలు అతనిచుట్టూ చేరి 'వచ్చేనెల ఇచ్చేస్తా బ్రదర్. ఈచీర తీసుకుంటూ' అని 'దీని ఖరీదెంత' 'అదెంత' అంటూ అతని ప్రాణం తీస్తున్నారు.




'వాచ్‌మేన్! నాకు లెటర్ రాలేదూ?' అంటూ ఓ కోమలి విరాళ పడిపోతోంది.

'నాకు ఫోనువస్తే మళ్ళా చెయ్యమను' అంటోందో ఓ పనిలేనమ్మ.

'ఈవెనింగ్' మా బ్రదర్‌వస్తే వెళ్ళిపోవద్దను వాచ్‌మేన్' మరో సోదరి హెచ్చరిక.

కామన్‌హాలు ప్రక్కనున్న ఆఫీసుగదిలో కాస్సేపు రేడియో విందామని కూర్చోబోయిన రాధికకు ఈగందరగోళం వినుగవిపించింది. మరచిపోదామన్నా చిట్టి ఉత్తరం గుర్తొచ్చి మనసుని బాధపెడుతోంది. దానికితోడు సుధాకర్ వస్తాననడం రాధికకు చిరాగ్గా ఉంది. "ఇంతకీ యితనెవరు? అన్నగారు వ్రాయనేలేదు" ఆలోచిస్తూనే రూము దారి పట్టింది.

* * *

సాయంత్రం ఐదైంది. విజిటర్సు మెల్లగా వస్తున్నారు. సుధాకర్‌కోసం ఎదురుచూస్తూ రాధిక కామన్ హాల్లో ఒకకుర్చీలోకూర్చుని పేపరు తిరగేస్తోంది. రేడియోలో "జగమే మాయ..." పాట వస్తోంది. "ఇలా ఎదురుచూడ్డంవినుగుబాబూ అన్న హైమకి రావడం ఈమహానుభావుడికి అలవాటు లేదులా ఉంది" అనుకుంటుండగానే "మిస్ రాధిక రూమ్ నంబరు 38 పిలుస్తావా అనే తియ్యని గంభీరకంఠం వాచ్‌మేన్‌తో మాట్లాడ్డం వినిపించింది. తెల్లని అరడగుల విగ్రహం, కొద్దిగా వంకర్లు తిరిగిన క్రాఫు, తెల్లని డ్రస్సులో హుందాగా ఉన్న అతన్ని సుధాకర్‌గా పోల్చుకొని మెల్లిగా అతనిదగ్గరకువెళ్ళి 'నమస్తే! నేనే రాధికను" అంది.

"నాపేరు సుధాకర్!" తన తెల్లని పలువరస మెరిసేట్లు చిరునవ్వు నవ్వుతూ ప్రతినమస్కారం చేసాడు.

"అలా అఖండమీద కూర్చుందాం" అంటూ రాధిక దారితీసింది. ఆమెవెనుక సుధాకర్ వెళ్తున్నాడు. రాధిక మనసెందుకో కొద్దిగా చలించింది "ఎంత అందంగా హుందాగా ఉన్నాడు" అనుకోకుండా ఉండలేక పోయింది.

రాదిక స్నేహితుల ప్రపంచం చాలా పెద్దదే. అందులో చాలామంది అబ్బాయిలు కూడా స్నేహితులున్నారు. అందరిలో అతి సులువుగా మాట్లాడే ఆమెకు సుధాకర్ ఎదురుగా మూగదానిలా కూర్చుంది. నిశ్శబ్దం రాజ్యం చేసిన కొన్ని క్షణాలు గతంలోకి జారుకున్నాయి. రాధిక కళ్ళలోకి సూటిగా చూస్తూ నిశ్శబ్దాన్ని భంగ పరచడానికన్నట్టు మీ రిసెర్చ్ టాపిక్ ఏమిటి? అని అడిగాడు సుధాకర్. అలా మొదలైన వాళ్ళ సంభాషణ చదువులు, రాజకీయాలు, ఉద్యోగాలు అన్నీ చుట్టి ఆఖరికి స్వవిషయాల్లోకిదిగింది.

'రాధికా! మీరేమను కోనంటె చిన్న విషయం అడగాలని ఉంది. అపార్థం చేసుకోరు కదూ!' పెదాలమీద అదే చిరునవ్వుతో అభ్యర్థనగా అడుగుతున్న సుధాకర్ కి 'ఊహూ' అంటూ తన సమ్మతి చెప్పింది.

మీరు ఇక థీసెస్ సబ్మిట్ చేసే రోజులు దగ్గరవు తున్నాయి కదా! ఇంచుమించు మీ ఆశయం నెర వేరిందన్నారు కదూ! ఇక తరువాతేం చెయ్యాలను కుంటున్నారు, సుధాకర్ మాటలు రాధిక మన

మలో మళ్ళా తుఫాను రేపాయి, చిట్టి ఉత్తరం కళ్ళల్లో మెదిలింది ఒక్కసారి గుండె ఆగినట్లని పించింది. అమ్మ నాన్నగారికి ఎంత మానసిక పరి వేదనని పదిలంగా అందిస్తున్నావో తెలుసా? చిట్టి మాటలు మళ్ళా మళ్ళా గుర్తు వస్తున్నాయి. అదే నిజమైతే అమ్మ గుండె దడకి, నాన్నగారి బ్లడ్ ప్రెషరులోని సడన్ మార్పులకి తనే కారణమన్న మాట. భగవాన్! ఏమిటీ పరీక్ష.' — సుధాకర్ ఉనికినే మరచి ఆలోచనలపూసల దండ అల్లుతున్న రాధికను 'ఏమండీ! దీర్ఘంగా ఆలోచిస్తున్నారే!' అని రెట్టించాడు. అల్లుతున్న దండతెగి రాధిక తృళ్ళిపడింది. వెంటనే తడుముకో కుండా మావాళ్ళు పెళ్ళి చేసుకోమంటున్నారు. ఇంత కాలం నామాట వాళ్ళు కాదనలేదు. ఇక వాళ్ళ మాట కాదనడం నాకూ మంచిదికాదు అంటున్న రాధికమాటల్ని కాస్త ఆశ్చర్యంగా, మరికొంత ఆనందంగా వింటున్న సుధాకర్ 'ఆల్ ది బెస్ట్' అంటూ నవ్వాడు. అతనికళ్ళల్లో ఏదో స్పార్క్. రాధికమనసు ఇప్పుడు ప్రశాంతంగా ఉంది ఆ నిర్ణయం తీసుకున్నాక.

టైము ఆరయ్యింది. హాస్టలు లోపలనుంచి గంట మ్రోగుతోంది. 'విజిటర్స్ని వెళ్ళిపొండి' అన్నట్లు సుధాకర్తో అదేఅంది; ఆ బెల్కి అర్థం ఇది అంటూ! ఇద్దరూలేచి గేటువరకూ వచ్చారు. సుధాకర్ వెళ్ళిపోతాడంటే ఆమె మనసేదోలా ఉంది సెలవు తీసుకొని, ముందు

'రేపు తిరుమలకి వెళ్తాను. మీకేం అభ్యంతరం లేకుంటే నాకు కంపెనీ ఇస్తారా?' రాధికలోని మార్పుని కనిపెడుతున్న సుధాకర్ మర్యాదగా అడిగాడు. ఆమెకెందుకో చాలా హాయి అనిపించి 'సరే...' అని అతనికి 'గుడ్నైట్' చెప్పి తన రూమువైపు దారితీసింది. 'తన మనసెందుకిలా అయిపోతున్నది' తర్కించుకుంటూ రూము చేరిన రాధికకు ఎదురుచూస్తూ కూర్చున్న సుమన కనిపిం చింది. 'రాధీ? ఎవరా హీరో? భలే హేండ్సమ్గా ఉన్నాడు. యద్దనపూడి రాజశేఖరంలా కొంపతీసి తమరు సెక్రటరీ అయిపోరుకదా!' అంటూ వేళా కోళం పట్టించడం మొదలెట్టింది. వాళ్ళిద్దరూ ఎప్పుడూ హాస్యంగా అనుకుంటారు 'రాజశేఖరం కనిపిస్తేనే నే పెళ్ళి చేసుకుంటా' అని సుమన అంటే, 'ఒకడే దొరికితే ఇద్దరం చేసేసుకుందాం.' అంటాది రాధిక.

రాధిక మనసంతా సుధాకర్ ఆక్రమించు కున్నాడు. రేపు అతనితో 'హిల్స్'కి వెళ్తుందంటే ఆమెకు చాలా సంతోషంగా ఉంది, డిప్యూటీ వార్డెన్ దగ్గర పర్మిషను తీసుకుంది హిల్స్కి వెళ్ళడానికి

* * *

మర్నాడు తెల్లవారుఝామునె లేచిన రాధిక తలకి స్నానంచేసి అరణీ పట్టుచీర కట్టుకొంది 6-30 గంటలకల్లా సుధాకర్ వచ్చాడు ఇద్దరూ కలసి తిరుమల వెళ్ళారు. చదువు,సంస్కారం అన్నీఉన్న ఆ యిద్దరూ స్నేహితులుగా కలసిపోయారు.

దర్శనం చేసుకొని తిరిగి వస్తూ కొండమీదున్న కొట్లు చూస్తూ ఇద్దరూ నడుస్తున్నారు. ఆ ప్రాంత మంతా ఒకటే హడావిడిగా ఉంది. గీయించిన

# చందా రేట్లు

## ప్రగతి

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 6-50 | 7-80 |
| 6 నెలలకు | 13-00 | 15-60 |
| 12 నెలలకు | 26-00 | 31-20 |

— సర్క్యులేషన్ మేనేజర్.

గుండ్లు, పెరిగిన తలలు, స్నానాలుచేసి తడిబట్టలతో వచ్చేస్తున్న జనం, కులం మతం, భాష, ప్రాంతం సర్వం మరచి స్వామి దర్శనంకోసం ఎగబడే ప్రజానీకం. సుధాకర్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు. రాధికకు ఇది బాగా అలవాటు. తరచు ఆమె వస్తుం టుంది దైవ దర్శనంకోసం. ఒకకొట్లో నల్లని రాతి విగ్రహాలు, చెక్క బొమ్మలు, మందిరాలు అన్నీ ఉన్నాయి సుధాకర్ అక్కడకు దారితీశాడు. ఒక చెక్కమందిరం కొన్నాడు. తరువాత ఇద్దరూగార్డెన్స్ చూడ్డానికి వెళ్ళారు. రంగు రంగుల గులాబీలు ఎంతో అందంగా ఉన్నాయి. లౌడ్ స్పీకరు నుంచి వెంకటేశ్వర స్తోత్రం కర్ణ ప్రియంగా విన వస్తోంది ఇద్దరూ ఓ చెట్టునీడలో కూర్చున్నారు.

'రాధికా! నా తిరుపతి రాకకు మీరు గుర్తుగా ఈ ఖాళీ మందిరాన్నిస్తున్నా. ఇందులో ఏ దేవుడ్ని ప్రతిష్ట చేస్తారో!' చిలిపిగా నవ్వుతూ అడుగుతున్న సుధాకర్ కళ్ళలో ఏదో చెప్పలేని ఆతృత తొంగి చూస్తోంది

'సుధాకర్! ఈ నల్లటి చెక్క మందిరంలో ఓ తెల్లని విగ్రహం పెడితే బాగుంటుంది. ఖాళీ మందిరంలో ప్రతిష్ఠించిన విగ్రహం చిరస్థాయిగా ఉండిపోవాలి' ఏ మంటారు! అంటూ తిరిగి ప్రశ్న వేసింది రాధిక.

ఆమె మాటల్లో అర్థం తెలుస్తున్న సుధాకర్ నవ్వి ఊరుకున్నాడు. నిజమే నంటూ! కా సేపు అక్కడే గడిపి తిరుగు ముఖం పట్టాడు.

రాధిక హాస్టలుదగ్గరకు వచ్చేసరికి అయిద్దయింది సాయంత్రపు నీరెండలో యూనివర్సిటీ బిల్డింగులు అందంగా ఉన్నాయి, రోడ్డు మీద నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ ఇంజనీరింగ్ కాలేజి పిల్లలు గాంధీ రోడ్డు పావనం చెయ్యడానికి బయలు దేరారు రాధికను హాస్టల్లో వదిలి ఆమె దగ్గర సెలవు తీసు కొని సుధాకర్ వెళ్ళిపోతుంటె ఆమెలోని సర్వ శక్తుల్ని ఎవరో లాక్కుపోతున్నట్లు పీలయ్యింది పాపం రాధిక.

* * *

సుధాకర్ తిరుపతివదిలి వారం అవుతోంది. రాధిక మనసంతా ఆక్రమించుకున్న సుధాకర్ ఆలోచనలు ఆమెను కలవర పెడుతున్నాయి. రోజులు చాలా మెల్లగా గడుస్తున్నాయి అనుకో సాగింది రాధిక కన్నెమనసులో ప్రేమబీజం పడాలే గాని అది మొలకెత్తి అతిత్వరలో ప్రేరేపిస్తున్నడం సహజమే. ప్రేమ ఓపెద్ద ఓపస్. అది అతిత్వరలో పెరిగి క్రానిక్గా తయారవుతుంది. మనుషుల్లో రాధికస్థితి అలానే ఉందిప్పుడు. ఇంతకాలం ఈ మనిషెక్కడున్నాడు? ఇప్పుడిలా నన్ను కలవర పెడుతున్నాడు. రాధిక మనసు మూగగా రోదిం చింది. ప్రతిమనిషీ జీవితంలో ఈ ప్రేమకు ఎప్పుడో ఒకసారి లొంగిపోవాలి. తనూ విశాలమైన ప్రపం చంలో సృష్టినియమాలు దాటలేనిది ఒక స్త్రీనన్న మాట.

రోజూ సుధాకర్ ఉత్తరం కోసం ఎదురు చూస్తున్న రాధికకు నిరాశే ఎదురైంది. ఆరోజు ఆదివారం. తలస్నానంచేసి తలారబెట్టుకోడానికి కామన్హాల్లో కాఫీగ్లాసుతో ఫేను క్రింది కూర్చుంది. టైము 9 30 అవుతోంది ఉదయం పోస్టువచ్చే టైమది. ఈరోజైనా ఉత్తరాలేమైనా వస్తాయా? నానిర్ణయం వ్రాసానుకదా చిట్టికి. అయినా జవాబు లేదు. యింకా ఎందుకు మౌనం పట్టాడు చిట్టి తండ్రి! రాధిక ఆలోచనలకి అడ్డంవస్తూ పోస్టు మాను మూడుకవర్లు ఇచ్చి వెళ్ళాడు. ఒకేసారి మూడు ఉత్తరాలు. రాధిక మనసు ఆనందంతో ఒకగెంతు గెంతింది. మూడిటల్లో ఒకటి చిట్టిది. రెండోది నాన్నగారు, మూడోది ప్రేమలేఖ ఈ కవరు ఎవరిది చెప్మా? వ్రాతకూడా క్రొత్తగాఉంది. ఎవరిదైతేనేంలె, చిట్టి ఉత్తరం చూడాలిముందు అనుకుంటూ కవరు చించింది. ఆమెకు చిట్టిముందు ప్రపంచంలో ఏదైనా దిగదుడుపే. ఆ అక్కకి తమ్ముడంటే అంతప్రాణం. మెల్లగా కాగితాలు బయటకుతీసి విప్పబోతుంటె వాటిల్లోంచి రెండు ఫోటోలు జారిపడ్డాయి. ఒకదాంట్లో సుధాకర్, చిట్టి మరోటి సుధాకర్ ఒక్కడిదీని. రాధికకనుబొమ్మలు చిట్టితో సుధాకర్ని చూసేసరికి కొద్దిగా ముడి

# వ సం త క న్య




—ఈశ్వర్, కాకినాడ-3

వచ్చాయి. ఒక్క పరుగులో రూములోకి వెళ్ళి తలుపు వేసి ప్రక్కమీద కూర్చుని ఆత్రంగా చిట్టి లేఖ చదవడం మొదలు పెట్టింది.

విశాఖ,
13-1-71.

నా ప్రాణసమానమైన అక్కా!

ఈరోజు భోగిపండుగ. నీకెలాగడిచింది? నాకు చాలా ఆనందంగా ఉంది. నీవు నా అభ్యర్థనని అర్థంచేసుకొని మా అందర్నీ ఆనందపరిచేట్టు నీ మనసు మార్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నిన్ను చూసివచ్చిన సుధాకర్ నీవు పెళ్ళి చేసుకుంటానన్నావని చెప్పారు. ఆయన నిన్ను ఒకటే పొగుడుతున్నారు. చాలా మంచిదానవట. నిజమా?

నా ప్రియమైన అక్కా! సుధాకర్ నాకెలా తెలుసా? అని బోలెడు ఆశ్చర్యం వెళ్ళబుచ్చవచ్చును. సుధాకర్ నా ప్రాణస్నేహితుడు. ఆయన ఈ ఊర్లో ఒక పేరుబడ్డ డాక్టరు. నాకు సంవత్సరంక్రితం పరిచయమయ్యారు. నీకు గుర్తుందా నా థర్డ్ ఇయర్ పరీక్షల ముందు జ్వరం వచ్చింది? అప్పుడు నా ఫ్రెండు చెప్పాడు డాక్టర్ సుధాకర్ బాగా ట్రీట్ చేస్తారని. ఆయనదగ్గరకు వెళ్ళాను చూపించుకుందామని. పరీక్షలముందు అలా జ్వరం రావడం నాకు బాగా దిగులేసింది. కానీ ఆయన ఎంతబాగా ధైర్యం చెప్పారో తెలుసా? ఆయన మందుల ప్రభావం, ఆత్మీయతవల్ల త్వరలో తగ్గిపోయింది. అప్పటినుంచీ ఆయన అంటే నాకు అభిమానం, గౌరవం ఏర్పడ్డాయి. అలా మొదలైన మా పరిచయం ప్రాణస్నేహితులుగా మార్చివేసింది. ఆయన అవివాహితుడు. ఆయనకో సొంత ఇల్లుందిక్కడ. చాలా సార్లు ఆయనతో ఆ యింట్లో ఉండి. ఆయన కార్లో తిరిగాను. అంటే ఆయనను చాలా దగ్గరగా చూసానన్నమాట అన్నివైపుల్నించీ.

సుధాకర్ ఓ రోజు నా రూముకి వచ్చారు. టేబిలుమీద ఫ్రేములో ఉన్న ఫోటో చూసి 'ఈమె ఎవరు'? అని అడిగారు. మా సన్నిహితత్వం అంతరంగిక విషయాలు చర్చించుకొనేవరకు వచ్చింది. అందుకే నీ విషయాలన్నీ ఆయనతో చెప్పాను.

ఆయనకు నీలాగే ఆదర్శాలు వున్నాయి. కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవాలనుకుంటే రెండుసార్లు సంబంధం అంతా కుదిరాక ఏ లోపం లేకుంటే అంత పెద్ద డాక్టరు కట్నం ఎందుకు వద్దంటాడు? అంటూ తిరిగి వెళ్ళిపోయారట. చూడు లోకంలో ఎంతటి మూర్ఖులున్నారో! అప్పటి నుంచీ ఇక పెళ్ళి ప్రయత్నాలు వాయిదా వేసుకున్నారట. తనకునచ్చిన అమ్మాయి. చదువు సంస్కారాలతో ఉండి, కట్నం వద్దన్నా అపార్థం చేసుకోకుండా పెళ్ళికి ఒప్పుకుంటే అలాటి ఆమెను చేపట్టాలని ఎదురు చూస్తున్నారట. సుధాకర్ చాలా మంచివాడని నేను చెప్పేకంటే ఆయనతో కొద్ది సమయం గడిపిన నీవు ఒప్పుకుంటే బాగుంటుంది కదా! నేను నిన్ను దృష్టిలో పెట్టుకుని ఆయన్ని ఇంతకాలం నుంచీ పరీక్షగా చూస్తున్నా. ఆ వ్యక్తిలో ఎన్నదగిన లోపంలేదు. నీవు కోరేట్టు సిగరెట్లు కాల్చడు. హాట్ డ్రింక్సు తీసుకోడు. బీదలకి చాలా మటుకు ఉచితంగా వైద్యం చేస్తాడు. అక్కా! నీవు అతని జీవిత భాగస్వామివి కాగలిగితే మనం అంతా అదృష్టవంతులం అవుతాం. నీవు 'ఊఁ' అంటే నిన్ను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు సుధాకర్.

ఇద్దరం కలిసే ఈ నాటకం ఆడాము. కావాలనే సుధాకర్‌ని నీదగ్గరకు పంపాను. ఆయన నీదగ్గరకు వచ్చేప్పటికి నీ మనసు మంచి సంఘర్షణలో ఉండాలనే అంత ఘాటుగా ఉత్తరం వ్రాశాను. నన్ను క్షమించు! కానీ ఒక కోరిక. సుధాకర్ నీకు నచ్చాడంటూ ఒక ఉత్తరం వ్రాయి. నీకు నిజంగా నచ్చాడుకదూ! ఏదో శక్తి నాలో నమ్మకాన్ని పెంచుతోంది. అమ్మా నాన్నగారికికూడా ఆయన

# మారిన కాలంలో మగువ పరిస్థితి

—విజయా సత్యమూర్తి

ఈ కాలంలో 'భార్య' అనే ఆడదానికి ఫుల్ అధికారం ఉందని కార్టూన్స్ చూస్తుంటే తెలుస్తుంది. ఎలా అంటే? చూడండి, భర్తగారి నెత్తిన కోడిగుడ్డంత బొప్పి, భార్య చేతిలో అప్పడాల కర్ర. అర్థం అయిందికద సోదరీమణులారా! ఈ కార్టూన్స్ వేసేది ఎవరో తెలుసా సోదరీ, ఆడదికాదు. అచ్చం మగవాడే. పత్రికల్లో కార్టూన్స్‌చూచి చాలామంది భర్తలు క్షమించాలి (మగవాళ్ళు) ఏమేవ్? ఒసేవ్? మీకెంత పేరు ప్రఖ్యాతులో చూశావా? అంటూ ఎగతాళి చేస్తుంటారు. అకటా...ఆడవాళ్ళకి ఎంత అవస్థవచ్చి పడిందండీ. యీ కాలంలో పెళ్ళయిన సగంమంది ఆడవాళ్ళ గతి. ఏమండీ! సోడాతాగాలి ఓ ఐదు పైసలు ఇస్తారూ? సినిమాకి పక్కింటి పిన్నిగారితో వెళ్ళమంటారా? వద్దంటారా? అని అడుగుతుంటారు. పైగా ఆడదానికి ఎన్ని హక్కులో ఎంత స్వాతంత్రమో" అని పేరు. ఏం? తనకన్నా పెద్ద అయిన భర్తని సోడాకి డబ్బు అడగడం తప్పా? సినిమాకి అడిగి వెళితే మంచి పద్ధతేగదా? బరితెగించి తిరిగితే అర్థమేమిటి? అని మీరంతా అప్పుడే నామీద గైగైమని లేస్తున్నారు. అమ్మమ్మమ్మ...అలా అపార్థం చేసుకుని వంటికాలిమీద, తైమని లేచి అప్పడాల కర్రతో యుద్ధానికి రాకండి. మరి భార్య అనే బానిస (ఇది నా మాట కాదండోయ్) తనకన్నా పెద్ద అయిన భర్తని సలహా అడగవచ్చు. చిన్ని విషయాలకి గూడా బెదిరించినట్లు దెయ్యంలా ముఖం పెట్టుకుని, ఇది చెయ్యమంటారా? అఘోరించమంటారా? చాకలోదొస్తాడు, డబ్బులు ఇచ్చిపోండి. బసుకోసం అబ్బాయి గోల చేస్తున్నాడు ఓ ఐదు పైసలు నా ముఖాన పారేసి పోండి. అడగటం చూస్తే...ఓ స్త్రీ కాలం మారింది. నీవు పురుషుడి చేతిలో కీలుబొమ్మవి. నీ బ్రతుకు బానిస బ్రతుకు, నీకు పట్టిన యోగంఅల్లా అప్పడాల కర్రతోనూ, చీపురు కట్టతోనూ కార్టూన్స్‌లో కనపడటంవరకే అనిపిస్తుంది.

చాలామంది మగవాళ్ళు జీతం డబ్బులు లెఖ్ఖ ప్రకారం ఇచ్చేవాళ్ళకి ఇచ్చి ఓ పావలా చిల్లర పోనీకదా అని ఇల్లాలికిచ్చి ఆఫీసునుంచి రాంగానే ఆ పావలా చిల్లరా వుందా? లేదా? అని తెలుసుకొని తృప్తిపడుతుంటారు. ఆ పోదురూ మరి బడాయి యీ కాలంలో అన్ని విషయాల్లో ఆడపెత్తనం. పెద్దాలకి ఆడవాళ్ళు, గుడ్డల కొట్లలో ఆడవాళ్ళు. జీతం రాంగానే...అంతా ఇల్లాలి చేతిలో పోస్తాడు. అని మీరంతా అంటున్నారా? దానికి నా జవాబు, ఎందుకు అలా మీరు మీ హక్కుల్ని తప్పించుకొని బానిస బ్రతుకు బతుకుతూగూడా బుకాయిస్తారు. ఒక్కసారి మనస్ఫూర్తిగా జవాబు ఇవ్వండి. మీ స్నేహితురాలు రమ్మన్నదని మీ శ్రీవారికి తెలియకుండా బజారువెళ్ళి కొత్త ఆలస్యంగా రండి. అప్పుడు మీ శ్రీవారి అవతారం. ధూం, ధాం, లు ఏవిధంగా ఉండేదీ చెప్పండి చూద్దాం. భార్య అనేది భరించేది అని అర్థమా? భార్యా భర్తలు ఒకళ్ళమీద ఒకళ్ళు అధికారం చలాయిస్తూ సంసారం చేయటం చాలా హీనము. ఆనందంతో ఆప్యాయంతో ఒకరిమాటలు ఒకరు మన్నించటం ఎంత అనురాగం తొణికిసలాడుతుందో చూడండి. ఆ సంసారంలో అదే... పక్కనున్న ఖార్తి ఓ హీనప్రాణిగా తలచి, సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్‌లా తయారు చేస్తే ఆ సంసారం నందన వనమా? నరక లోకమా? ఇది టీసీ కాలం కాదుగాని, పాపం ఆడ ప్రాణులు చాలా సంసారాల్లో బానిస బ్రతుకులు బతుకుతున్నాయి. అలా బానిసల్లా పడి లోలోపల కుములుతూగూడా...పాపం, పిచ్చి తల్లులు "మా వారు ఎప్పుడూ కోప్పడరండీ ఏదో వారికి వంట్లో బాగుండక కూత (కేక) లేస్తుంటారు." అంటూ బుకాయిస్తారు పైకి. కారణం స్త్రీలకి సహనశక్తి ఎక్కువకదండీ మరీ అందుకు. ఇలాటప్పుడు ఆ పురుషపుంగవుల్ని అనక్కరలేదు. ఫూలిష్ ఉమన్ని మీ భర్త అని ముఖాన అనవచ్చు. భార్యని అనుమానంగా చూసిన పురుష పుంగవుని ఏమనాలో నా కర్థం కావటంలేదు. హక్కులంటే? స్వాతంత్ర్యం అంటే: భర్త ఎదిరించమనా? అని మీరనవచ్చు. కాదు మారిన కాలంలో మారని మనుషుల మన స్తత్వాల గురించి ఆలోచించండి అనే... నా యీ వ్యాసం యొక్క సందేశం. ఎన్ని విషయాలలో మార్పు వచ్చినా, మగువల పరిస్థితి మామూలుగానే ఉంది. పుట్టింటికి లెటర్ వ్రాయాలంటే. శ్రీ వారి అజ్ఞ కావాలి. పక్కింటి పిన్నిగారితో బజారుకెళ్ళటానికి, ఓ గంట ప్రాధేయ పడితే, సరే వెళ్ళి తిరిగిరా, (తిరిగిరాక ఎక్కడికిపోతుందయ్యా మహానుభావా.) భర్త ఎదుట హీరోని పొగడకూడదు. ఆయన గారు మటుకు, హీరోయిన్ బుగ్గలు గులాబీ మొగ్గలు వగైరా వర్ణనలు చేయవచ్చు. మొగుణ్ణి బుట్టలో పెట్టుకొనేవారు ఉన్నా చాలాకొద్దిమంది. అందువల్ల మనం తక్కువ సంగతిని వదిలేద్దాము.

భార్యదాకా ఎందుకు పక్కింటి ఆవిడని ఎంతో హీనంగా మాట్లాడుతాడు. ఒకాయన పాపం అది నిజం కాకపోయినా భార్యామణి ఒక్కిన పేనులా వినాలిసిందే. లేకపోతే పళ్ళురాలతాయ్. భర్త కాలేజీ అమ్మాయిల్ని రకరకాలుగా ఆడిపోసుకుంటాడనుకోండి. స్వాతంత్ర్యం లేని ఆడది. కాటి పండు తలమీద పడ్డట్టు ఊ అని మూలిగి ఊరుకోవాలిసిందే పనాయి మగాళ్ళతో మాట్లాడితే బాబోయ్ నువ్వు పుట్టింది సీతమ్మ పుట్టిన దేశంలో నేనా అని గదమాయింపు అంతటితో పోతే పరవా లేదు. తన మొగతనానికి ఏదో చిన్నతనం వచ్చి

---

వచ్చాడు. నీ లేఖకోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటా!

నీ ప్రియ తమ్ముడు,
చిట్టి.

సుదీర్ఘమైన చిట్టి ఉత్తరం రాధిక మనసుని కలవరపరిచింది. సుధాకర్ని భర్తగా ఊహించుకుంటుంటే పెళ్ళంటే ఇన్నాళ్ళూఉన్న భయంపోయి తృప్తిగా ఉంది.

తరువాత రాధిక తన తండ్రి లేఖ చదివింది. "సుధాకర్ విషయంలో నీవేమంటావు తల్లీ!" అంటూ వ్రాశారాయన.

ఆఖరిదిగా అపరిచితమైన దస్తూరీలోఉన్నమూడో కవరు చించింది. లేత నీలం కాగితాలమీద, నల్లని సిరాలో పొందికగా వ్రాసిన ఆ ఉత్తరం సుధాకర్ వ్రాసింది. ఒక్క క్షణం రాధిక ఊపిరి తీసుకోడం మరచిపోయింది.

విశాఖ,
13.1.71.

"రాధికగారికి,

క్షేమంగా విశాఖ చేరాను. మీతో గడిపిన కాలం నా హృదయంలో చిరస్మృతిగా మిగిలి పోతుంది. మీ లోని సహృదయత. స్నేహశీలత నన్ను చాలా ఆకర్షించాయి. ముఖ్యంగా అంత చదివిన మీరు ఊహించలేనంత నిరాడంబరంగా ఉండడం నన్ను ముగ్ధుణ్ని చేసింది.

మీ చిట్టి నాకు ప్రాణస్నేహితుడు. వయసు భేదం మామధ్య అడ్డుగోడగా నిలవలేక పోయింది. మీరు నా గురించి ఏమను కుంటున్నారో తెలీదు. మీకీపాటికి మీ చిట్టినుంచి ఉత్తరం వచ్చిఉంటుంది మీ దగ్గరకు వచ్చినపుడు అతని విషయం చెప్పనందుకు మన్నించండి. నేను సూటిగా ఓ మాట అడుగుతాను. అపార్థం చేసుకోరు కదూ! మీ సాహచర్యం నేను కోరుకుంటున్నా. అంగీకరిస్తే ధన్యుణ్ని. లేకుంటే మన స్నేహానికి అడ్డురాదు. ఇలాగే ఉండిపోదాం. ఏ మంటారు?

మీ లేఖకై ఎదురు చూస్తుంటాను.

మీ శ్రేయోభిలాషి,
సుధాకర్.

సుధాకర్ ఉత్తరం చదివి రాధిక ఉక్కిరి బిక్కిరై పోయింది. చిట్టి పంపిన సుధాకర్ ఫోటోని ఎన్నిసార్లు చూసినా తనివి తీరనట్టు అలా చూస్తూనే ఉండిపోయింది.

★